క్లుప్తంగా

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

భువనగిరి : వైఎస్ షర్మిల అరెస్టును నిరసిస్తూ మంగళవారం వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అతహర్ మాట్లాడుతూ.. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ విషయంపై సిట్‌ను కలిసేందుకు వెళ్తున్న షర్మిలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. 30 లక్షల నిరుద్యోగుల జీవితాల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తున్న షర్మిలపై ప్రభుత్వం పోలీసులచే తప్పుడు కేసులను పెట్టడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షకీల్, వాహెద్, అమెర్, రాకేష్, నవీన్, వసీమ్ ఉన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

రామన్నపేట : న్యాయవాదుల రక్షణ చట్టం సాధన కోసం ఈ నెల 29న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఐలూ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఏళ్ల శ్రీశైలంలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కేమ రామదాసు, పాల్వంచ జగతయ్య, యాదయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలి

భువనగిరి టౌన్ : రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ నాగేశ్వరచారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగనమోహన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సత్యం, శ్రీను, ఉమాశంకర్ ఉన్నారు.

పలువురికి సన్మానం

ఆత్మకూరు(ఎం): హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన ఎంఎ మతిన్, పరకాల శ్రీశైలం గౌడ్‌లను మంగళవారం బాల్య మిత్రులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎలిమినేటి జహంగీర్, పైళ్ల గోపాల్‌రెడ్డి, ఎలిమినేటి నగేష్, కందడి అనంతరెడ్డి, రంగా శేఖర్, లోడి భాస్కర్, కారుపాటి యాదగిరి, వనం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

యూనిటీ కళాశాలలో జాబ్ మేళా

భువనగిరి : మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో మంగళవారం జాబ్ మేళా నిర్వహించారు. సాయి పేరంటరల్ కంపెనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు హాజరైన విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. జాబ్‌మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అంపటి శ్రీనివాస్, డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి,ప్లేస్మెంట్ ఆఫీసర్ పృథ్వీరాజ్, రాజీవ్, ఇస్మాయిల్,రవికుమార్, ఏఓ సునీత తదితరులు పాల్గొన్నారు.

మే 3నుంచి బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు

ఆత్మకూరు(ఎం): మే 3 నుంచి 7వరకు బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ జన్నాయికోడె నగేష్ తెలిపారు. బొడ్రాయి ఉత్సవాలకు సంబంధించిన పత్రాన్ని మంగళవారం వేమన పీఠాధిపతి విజయ భాస్కర్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత, ఉప సర్పంచ్ నవ్య, అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం

బీబీనగర్: మండలంలోని జైనపల్లి గ్రామంలో గల శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదా నం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలమల్లేశంగౌడ్, ఎంపీటీసీ స్వప్నరాజశేఖర్, ఉప సర్పంచ్ రమేష్, చంద్రశేఖర్‌గుప్తా, శ్రీనివాస్, మధు పాల్గొన్నారు.

ప్రపంచ మలేరియా దినోత్సవం



మోత్కూరు : ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైద్యాధికారి హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని శారాజీపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నవీన్ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు లక్ష్మి, అనిత, నిర్మల, రత్నాబాయ్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది ర్యాలీ చేపట్టారు. మలేరియా నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హైమావతి, ఏఎన్‌ఎంలు స్వర్ణలత, మహేశ్వరి, రజిత, ఫర్వీన్ పాల్గొన్నారు.

ఊరూరా గులాబీ జెండా రెపరెపలు

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం పట్టణకేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద బీఆర్‌ఎస్ జెండాను ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్‌చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం, గునిగంటి మల్లేశ్, చంద్రంయాదవ్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలవ్యాప్తంగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఆ పార్టీ జెండా ను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మున్సిప ల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్ర భాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్, గుండె బోయిన వెంకటేష్, నవీ న్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, చలమందరా జు, కిరణ్, పరమేష్, జంగారెడ్డి, ఊడుగు రమేష్, సంజీవరెడ్డి, గోశిక నర్సింహ్మ, తూర్పాటి శంకర్, చాంద్‌పాష, గోలి శ్రీను, మునీర్, బాలరాజు, భాస్కర్, పాండురంగ, శేఖర్, బ్రహ్మచారి, రవి ఉన్నారు.

వలిగొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఆ పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సురకంటి వెంకట్ రెడి, రమేష్, మామిల్ల రత్నయ్య, గంగాధర్ రాములు, సత్యనారాయణ, శ్రీరాముల నాగరాజు, వెంకటేశం, ఎమ్మె లింగ స్వామి, ప్రభాకర్,ఎడవల్లి శాంతికుమార్ పాల్గొన్నారు.

రాజాపేట : బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఆ పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వీరేషం, నాయకులు భాస్కర్ గౌడ్, తిరుమలేష్, గుర్రం నర్సింహులు, గౌటె లక్ష్మణ్, జశ్వంత్, జెల్ల భిక్షపతిగౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, ఉపేందర్, సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, ఉప సర్పంచ్ గంధమల్ల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ అవిర్భావ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం గ్రామాల్లో ఆ పార్టీ జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు భిక్షపతి, ధనలక్ష్మి, మండల కో ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, ఎంపీటీసీ యాస కవిత, రామనర్సయ్య, మార్కెట్ డైరెక్టర్ దశరథ గౌడ్, రాజు, విజయ్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలవ్యాప్తంగా బీఆర్‌ఎస్ అవిర్భావ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఆ పార్టీ జెండాలను ఎగురవేశారు. వేడుకల్లో ఎంపీపీ కె.జ్యోతి, జెడ్పీటీసీ లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఉదయ్‌రెడ్డి, కార్యదర్శి మల్లేశం సర్పంచ్‌లు గుత్తా నర్సింహ రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, మహేందర్‌రెడ్డి, రాణి, రేఖ యాదయ్య, కోళ్ల స్వామి, ఉప్పు ప్రకాష్, కడమంచి సంధ్య, మెట్టు మహేందర్‌రెడ్డి, బొక్క యాదిరెడ్డి, ఎంపీటీసీలు ఏనుగు పుష్పమ్మ, గ్రామ శాఖల అధ్యక్షుడు బండ శ్రీనివాస్‌రెడ్డి, ఎడ్ల సురేందర్‌రెడ్డి, సత్యం, దామోదర్‌రెడ్డి, మొగులయ్య, విక్రం, శ్రీశైలం, ప్రతాప్‌రెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్ (టీఆర్‌ఎస్) ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఆ పార్టీ జెండాలను ఎగురవేశారు. పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అన్ని వార్డుల్లో, చౌరస్తాల వద్ద పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం వంగపల్లిలో జరిగిన నియోజకవర్గ స్థాయి పార్టీ ప్లీనరి సమావేశానికి తరలివెళ్లారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు బూడిద సురేందర్, గౌళికార్ అరుణ, అవుల మమత, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు ముక్కెర్ల అండాలు, మిట్ట వెంకటయ్య, కసావు శ్రీనివాస్‌గౌడ్, పాండవుల భాస్కర్, ముక్కెర్ల సతీష్, బాలయ్య, బూడిద అయిలయ్య, శ్రీనివాస్‌గౌడ్, బండి వాసు, వీరేశం, శ్రీశైలం, క్రాంతి పలువురు నాయకులు తదితరులున్నారు.

గుండాల : మండలవ్యాప్తంగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఆ పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎండీ ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి, జెడ్పీటీసీ కోలుకొండ లక్ష్మి పాల్గొన్నారు.

మోత్కూరు : బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని పనకబండ, దాచారం, పాటిమట్ల, అనాజిపురం, పాలడుగు, దత్తప్పగూడెం గ్రామాల్లో ఆ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు పార్టీ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మినర్సింహ్మారెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్‌రెడ్డి, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాంపాక నాగయ్య, మండల అధ్యక్షులు రమేష్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, గ్రామ శాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండల వ్యాప్తంగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట మల్లేషం, గంగుల శ్రీనివాస్, కౌన్సిలర్లు రాయపురం నర్సింహులు, కుండె సంపత్, సింగిల్ విండో డైరెక్టర్ కూళ్ల సిద్దులు, వెంకటేష్, జంపాల దశరథ, పల్లె మహేష్, సర్పంచ్‌లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఆ పార్టీ జెండాలను ఎగురువేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు నాగులపల్లి, జెడ్పీటీసీ శ్రీ రాముల జ్యోతి అయోధ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు బాలెంల త్రివేణి,కమ్మపాటి పరమేష్, పొన్నాల వెంకటేశ్వర్లు, జనార్ధన్ రెడ్డి, సాగర్, అరవింద్, రమేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల వ్యాప్తంగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఆ పార్టీ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మచ్చ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్,బొర్ర నర్సింహ, మహేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజు యాదవ్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుని మంగళవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, సింగిరెడ్డి నరసింహారెడ్డి, సర్పంచులు పోగుల ఆంజనేయులు, సత్యనారాయణ, యాకూబ్ పాల్గొన్నారు.



చౌటుప్పల్ : పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి



యాదగిరిగుట్ట : జెండావిష్కరిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకులు



భూదాన్‌పోచంపల్లి : బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు



ఆలేరురూరల్ : బహదూర్‌పేటలో పార్టీ జెండా ఆవిష్కరణ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మోత్కూరు : దాచారంలో..



వలిగొండ : బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



గుండాలలో..



అడ్డగూడూరులో..



రామన్నపేట : పల్లివాడలో బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేస్తున్న నాయకులు



రాజాపేట : జెండా ఎగురవేస్తున్న నాయకులు



బొమ్మలరామారంలో..



ఆత్మకూరు(ఎం) : జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

హామీల అమలులో కేంద్రం విఫలం

ఆలేరురూరల్ : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐకెఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రెండో మహా సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా రైతు కూలీలు పేదలు సాగించిన వీరోచిత పోరాటాల ఫలితంగా వన్ బై సెవెంటీ పైసా చట్టం వచ్చాయన్నారు. వీటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా అనేక లొసగులతో అడ్డుకుంటున్నారన్నారు. నిత్యావసర వస్తువుల సరుకుల ధరలు పెంచి సామాన్యులపై పెనుభారం మోపారని ఆరోపించారు. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న ఎన్నో హక్కులను రద్దు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గౌరీ ఐలయ్య, భాస్కర్, అడివయ్య, సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మామిడాల సోమయ్య, సర్పంచ్ నర్సింహారెడ్డి, నాగరాజు, సుగుణ, సిద్దేశ్వర్, మల్లేషం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అశోక్

భారీ వర్షం.. రహదారులు జలమయం

భువనగిరి : పట్టణంలో మంగళవారం రాత్రి ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని రహదారులు జలమయమయ్యాయి. డ్రెయినేజీలు పొంగి పొర్లాయి. విద్యానగర్, కుమ్మరివాడ, హౌసింగ్ బోర్డు కాలనీల్లోని ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరింది. పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

యాదగిరిగుట్ట: పట్టణంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో పట్టణంలోని ఆయా ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈదురు గాలులతో ఆయా ప్రాంతాల్లో ఉన్న హోటల్, బొమ్మల దుకాణాల ముందు వేసిన తాత్కాలిక పందిర్లు కూలిపోయాయి. ఈదురు గాలులు రావడంతో విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షం కొడుతున్న సమయంలో యాదాద్రి కొండపై భక్తులు ఇబ్బందులు పడ్డారు.

బీబీనగర్: మండలవ్యాప్తంగా మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గంటకు పైగా వర్షం కురవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి.

వలిగొండ : మండలవ్యాప్తంగా మంగళవారం రాత్రి సమయంలో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షం కురిసింది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

ఆలేరురూరల్ : మండలవ్యాప్తంగా మంగళవారం రాత్రి ఉరుములు, మెరుపులతో ఈదురు గాలలతో కూడిన అకాల వర్షం కురిసింది. మంతపురి, గొలనుకొండ, శారాజీపేట, కొలనుపాక, రాఘవాపురం, టంగుటూరు, కొల్లూరు, గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ని ధాన్యం తడిసింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు గంటపాటు కురిసిన వర్షం కారణంగా జాతీయ రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పట్టణ కేంద్రంలోని పలు ప్రాంతాలు వర్షపు నీటితో జలమయమయ్యాయి. గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు వర్షానికి తడిశాయి. పట్టణంలో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.



భువనగిరిలో కురుస్తున్న వర్షం



భువనగిరిలో జలమయమైన రహదారులు

తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచి

● ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి : అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచి అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశంలో భాగంగా బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధుల సభను పట్టణంలోని సాయి కన్వెన్షన్ హాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి ఎలా ఉందో ప్రతిపక్ష నాయకులు కళ్లు తెరచి చూడలన్నారు. బీడు భూములతో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రాన్ని పచ్చగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు బీజేపీ జాతీయ హోద ఇవ్వకుండా రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దెబ్బతీయాలనే ఆలోచన చేస్తుందన్నారు. భువనగిరి నియోజకవర్గంలో ఇప్పటికే వేల కోట్లు ఖర్చు చేసి గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలతో పాటు ఎన్నో అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందన్నారు. దళితులకు దళిత బంధు పథకం ద్వారా రూ. 10 లక్షలు అందజేసి సమాజంలో వారికి గౌరవం లభించేలా చేయడం జరుగుతుందన్నారు. సచివాలయానికి అంబేడ్కర్ పేరు పెట్టి కేసీఆర్ చరిత్రలో నిలిచిపోయడన్నారు. అనంతరం ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. అంతకు ముందు పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా 17 అభివృద్ధి అంశాలకు సంబంధించిన తీర్మానాలను ప్రతిపాదించి సభలో ప్రస్తావించి వాటికి ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, జిల్లా రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ కొల్పుల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీలు బీరు మల్లయ్య, ప్రణీత, పింగళిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు నోముల పరమేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేంద్ర రెడ్డి, ఎంపీపీలు, జె డ్పీటీసీలు,పీఏసీఎస్ చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ప్లీనరీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

రాజాపేట : కేంద్రంలో బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొటాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంతో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్యాస్, పెట్రోధరలు పెంచి సామాన్యులపై భారం మోపిందన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, సహాయక కార్యదర్శి హేమలత, నాయకులు ఆదినారాయణ, చంద్రకళ, లక్ష్మీపతి, గణేష్, దస్తగిరి, శ్రీఉన, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గోద శ్రీరాములు

మహనీయుల ఆశయాలను సాధించాలి



మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న బహుజన ప్రజాశక్తి నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మహనీయుల ఆశయాలను సాధించాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అన్నారు. మంగళవారం పట్టణకేంద్రంలో బహుజన ప్రజాశక్తి ఆధ్వర్యంలో మహనీయుల జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలను తొలగించడానికి మహనీయులు ఎంతో కృషి చేశారని అన్నారు. కుల వివక్షతను రూపుమాపే వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీలంతా ఏకం కావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ముసునూరి యాదగిరి, కొయ్యడ నర్సింహ, చింతల ప్రకాశ్, చింతకింది రమేశ్, ఏశాల మురళి, దానయ్య, బాలరాజు, లింగస్వామి, కృష్ణ, బాలస్వామి, శ్రీను, బుచ్చయ్య, లక్ష్మయ్య, వెంకటేశం, శ్రీకాంత్, పెద్దల శ్రీను, యాదగిరి, తండ రమేశ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

గుండాల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల కేంద్రంలోని గ్రంథాలయం ఆవరణలో గల గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పోస్టుకార్డులు పంపించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, ప్రియాంక, విజయ, సరిత, రాజు, నూరోద్దిన్, రాజు, రమేష్ పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

చౌటుప్పల్ : రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్ద కొండూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాయితి రమేష్‌గౌడ్, ఎంపీటీసీ బద్దం కొండల్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్లు దూర్క కృష్ణ, గుండెబోయిన రూపమ్మ, దుబ్బాక శశిధర్‌రెడ్డి, సీఈఓ రమేష్, శ్రీనివాస్, అయోధ్య, మల్లయ్యయాదవ్, బద్దం పాండురెడ్డి, ఇస్తారి, యాదయ్య, గోవర్ధన్‌రెడ్డి, పృథ్వీరాజ్, పెంటారెడ్డి, బాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

వలిగొండ : వలిగొండ నుంచి సుంకిశాల మీదుగా పులిగిల్లకు వెళ్లే బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి సిరిపంగి స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని సుంకిశాలలో సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండే కిష్టయ్య, మంగ బాలయ్య, రాములు, పాండు, చెరుకు స్వామి, రాములు, కాటపల్లి వెంకటేశం,బొడాసు సోమయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ అందెల హరీష్‌యాదవ్, ఎంపీటీసీ బందారపు సుమలత లక్ష్మణ్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈఓ ప్రణతి, ఉపసర్పంచ్ సతీష్ చారి, వైద్యాధికారి యాదగిరి, డాక్టర్లు శ్రీవాణి, ఉమారాణి, నవీన్‌కుమార్, లక్ష్మ ణ్‌బాబు, సుమతి, చంద్రకళ, లలిత, విజయ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాకలో గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం సర్పంచ్ రేపాక అరుంధతి ప్రారంభించారు. కార్యక్రమంలో నోముల మల్లేష్, నరేష్,డాక్టర్ జ్యోతి, జస్విని, సువర్ణ కుమారి పాల్గొన్నారు.

ఆర్టీసీ కండక్టర్లకు శిక్షణ

యాదగిరిగుట్ట: ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న కండక్టర్లకు ఏప్రిల్ చాలెంజ్ ఫర్ ట్రైనింగ్ (టీఏసీటీ) కార్యక్రమాన్ని మంగళవారం డిపో మేనేజర్ శ్రీనివాస్, రెడ్ క్రాస్ సోసైటీ డైరెక్టర్, రిటైర్డ్ హెడ్ మాస్టర్ పురుషోత్తంరెడ్డి నిర్వహించారు. కార్యక్రమంలో కండక్టర్లు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

బొమ్మలరామారం : మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు మంగళవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో రాజు గౌడ్, భీమ్ రా జు, శ్రీశైలం, రామస్వామి, భగవంత, దశరథ, సత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రారెడ్డి,సంజీవ రెడ్డి, చిరంజీవి పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు

చౌటుప్పల్ : ప్రయాణికులకు ఆర్టీసీ మెరుగైన సేవలు అందిస్తుందని నార్కెట్‌పల్లి డిపో ఇన్‌చార్జ్ మేనేజర్ వెంకటమ్మ అన్నారు. స్థానిక బస్‌స్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బస్‌స్టేషన్‌లలో అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామన్నారు. దివ్యాంగులకు రాయితీ బస్‌పాస్‌లను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ యాసీన్ అలీ, సీహెచ్‌ఎంచారి, సిబ్బంది రసూల్, బి.రామచంద్రం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి

భువనగిరిటౌన్ : అంగన్‌వాడీటీచర్స్ హెల్పర్స్‌లకు గ్రాడ్యుటీ అమలు చేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాటీ టీచర్స్, హెల్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరి ఐసీడీయూఎస్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. దేశ వ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాడ్యూటీ అర్హత సమస్యలపైన గత సంవత్సరం క్రితం సుప్రీం కోర్టు చరిత్రాత్మక తీర్పును ప్రకటించిదని వినతి పత్రంలో పేర్కొన్నారు. వెంటనే ఆ తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు కరుణ, రుక్మిణి, హేమలత, పద్మ, జయమ్మ, రేణుకా, సాధన, పుష్ప, బాలమణి, వరమ్మ తదితరులు పాల్గొన్నారు.